**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

**విజయవాడ,**
**తేది : 24 మే, 2021.**

మూడు వ్యవసాయ చట్టాలు విద్యుత్తు చట్ట సవరణలకు వ్యతిరేకంగా మే 26న బ్లాక్ డే ను రాష్ట్రమంతా జయప్రదం చేయాలని కోరుతున్నాము. 2020 నవంబర్ 26వ తేదీన ప్రారంభం అయిన రైతు పోరాటం ఇప్పటికి ఆరు నెలలు దాటింది. అయినా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించి చట్టాలను ఉపసంహరించుకోవడానికి నిరాకరిస్తోంది. ఈ సందర్భంగా మే 26న బ్లాక్ డేగా జరపాలని కిసాన్ సంయుక్త మోర్చా ఇచ్చిన పిలుపును స్థానికంగా ఎక్కడికక్కడ జయప్రదం చేయాలని, నల్ల జెండాలు ఎగురవేసి నిరసన తెలపాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు రాష్ట్ర కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తుంది. కరోనా కష్టకాలంలో ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా కార్పొరేట్ సేవలో మునిగిపోయిన మోడీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను బలవంతంగా రైతుల పైన, దేశం పైన రుద్దుతున్నది. ఈ నిరంకుశ పోకడలను అందరూ ఖండించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి, రైతు ఉద్యమాన్ని గౌరవించి వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి